



మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దు

ప్రజాశక్తి-నెల్లూరు:యువత మత్తు, మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దని, ఉన్నత విద్యనభ్యసించి వారి జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని ఎస్‌పి సిహెచ్ విజయరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం ఎస్‌పి కార్యాలయంలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా 'యువత మేలుకో.. భవిత మలుచుకో'. 'డ్రగ్స్‌ను వదులుకో', 'డ్రగ్స్ రహిత సమాజం..సంక్షేమానికి సంకేతం' అన్న నినాదాలు జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో పోస్టర్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. వ్యసనానికి గురైన వ్యక్తి జీవితం అంధకారంలోకి వెళుతుందన్నారు.వారి కుటుంబ సభ్యులు జీవితాలు నాశనం అవుతాయని అవగాహన


మాట్లాడుతున్న ఎస్‌పి

'కోటంరెడ్డి'కి 'టిడిపి' ఆహ్వానం ఉందా..!


టిడిపి నాయకుడు అబ్దుల్ అజీజ్
ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

◆స్థానిక నేతలతో సర్దుకుంటారా
◆రేపు అజీజ్ కార్యకర్తల సమావేశం
◆బాబు, లోకేష్ సమన్వయం చేస్తేనే ముందుకు

నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముందే బయటపడ్డారా? టిడిపి నేతలతో సమన్వయంతో పని చేస్తారా? చంద్రబాబు, లోకేష్‌బాబును కలిశారా? రాజకీయ భవిష్యత్తు ఏమిటి అనే విషయాలను ఇప్పుడు అంతా చర్చించుకోవాల్సి వచ్చింది. సొంత పార్టీతో దాదాపు తెగతెంపులు చేసు కున్నారు. స్వయంగా సిఎం పిలిచినా వెళ్లే పరిస్థితి లేదని చెబు తున్నారు. మరో వైపు తన మనస్సులోని మాటను బయటపెట్టారు. టిడిపి అభ్యర్థిగా పోటీచేస్తానని చెప్పడంతో ఆపార్టీ నేతల్లో ఆందోళన నెలకొంది. జిల్లా నేతలతో ఆయన అంత సఖ్యతగా లేదు. అనేక కేసులు ఉన్నాయి. టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ పరిస్థితి ఏమిటనే ప్రశ్న వస్తుంది. ఈ నేపథ్యంలో రేపు అజీజ్ రూరల్ నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఏం జరుగుతుందో చూడాలి.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ఇప్పుడు జిల్లాతోపాటు, రాష్ట్ర రాజకీయాలను వణికిస్తుంది. 30 ఏళ్ల నుంచి వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడుగా ఉన్నారు. జగన్ మోహన్‌రెడ్డి పార్టీ ఏర్పాటుచేయక ముందే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్ రాజీవ్ భవన్‌పేరుతో కార్యాలయం ఏర్పాటు చేసి, ప్రజల్లో మంచి పేరు తెచ్చు కున్నారు. వైసిపికి బలమైన నాయకుడుగా కోటంరెడ్డి పేరు తెచ్చు కున్నారు ఫోన్ ట్యాపింగ్ విషయంతో ఆయన ఒక్క సారిగా బయటకొచ్చారు. ముఖ్య మంత్రి జగన్‌తోపాటు, పార్టీ మంత్రులు, ఎంఎల్‌ఎలతో నువ్వా నేనా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. నేను వైసిపిలో కొనసాగలేనని తేల్చి చెప్పారు. ఇదే సమయంలో 2024 ఎన్నికల్లో టిడిపిలో పోటీచేయాలని ఉందని చెప్పడంతో ఇప్పుడు అటు వైసిపిని, ఇటు టిడిపిని కోటంరెడ్డి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. వైసిపికి ఎందుకు దూరమయ్యారు. టిడిపికి ఎందుకు దగ్గరయ్యారని విషయం ఎవరికి అర్థం కావడం లేదు. అసలు ఏం జరుగుతుంది. రాజకీయ అనుభవం ఉన్న కోటంరెడ్డి ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకున్నారనే విషయంపై ప్రజల్లో తీవ్ర చర్చ సాగుతోంది. కేవలం ఒక్క ఫోన్ ట్యాపింగ్ విషయంలోనే ఇలా చేస్తున్నారా ? ఇంకేమైనా ముఖ్య మైన అంశం ఉందా ? అనేది అను మాన మే. కేవలం వైసిపి నుంచి బయటకు రావడమే కాకుండా నువ్వా.. నేనా అన్నట్లు వివాదాలకు దిగుతున్నారు. ప్రతి రోజూ ప్రభుత్వాన్ని తన మాటలతో ఇరుకున పెడుతున్నారు. ఆయనతో పాటు బయటకొచ్చిన వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి మౌనంగా ఉంటూ, ఇంట్లోనే ఉన్నారు. శ్రీధర్‌రెడ్డి మాత్రం ఎందుకు ఇంత దూకుడుగా వ్యవహరిస్తున్నారనే ప్రశ్న అందరిని వేధిస్తోంది. ఇదే సమయంలో 40 సంవత్సరాల నుంచి టిడిపితో విబేధిస్తున్న కోటంరెడ్డి ఇప్పుడు టిడిపిని ఎందుకు ఎంచుకున్నారనే అనుమానం కలుగుతోంది.

ఎక్కడైనా కోటంరెడ్డి వివాదం హాట్ టాపిక్‌గా మారిపోయింది.

'టిడిపి' నేతల నిర్ణయం ఏమిటి..!

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విషయంలో జిల్లా టిడిపి నేతలు ఎవరూ మాట్లాడం లేదు. చంద్రబాబునాయుడు ఆదేశిస్తే నెల్లూరు రూరల్ నుంచి పోటీచేస్తానని ఇప్పటికే బహిరంగంగా ప్రకటించారు. ఇంత ధైర్యంగా చెప్పడానికి కారణం ఏమిటనేది చూడాలి. ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌ను కలిశారా ? వారి ఆశీర్వాదం తీసుకున్నారా ? అనేది వైసిపితోపాటు, టిడిపి నేతలను వేధిస్తోంది. టిడిపి జిల్లా అధ్యక్షుడి, నెల్లూరు రూరల్ ఇన్ ఛార్జ్‌గా మూడేళ్ల నుంచి పనిచేస్తున్న అబ్దుల్ అజీజ్ పరిస్థితి ఏమిటి, శ్రీధర్‌రెడ్డి వస్తే, ఆయన గమ్యం ఎటు, అంటూ చర్చసాగుతోంది. కోటంరెడ్డి ఇప్పటి వరకు టిడిపి జిల్లా నేతలతో ఎవరితోను మాట్లాడలేదని తెలుస్తోంది. మూడేళ్ల నుంచి ఇక్కడ టిడిపి నేతలు ఆయనతో గొడవలు పడుతూనే ఉన్నారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ నేతల తిరుమల నాయుడు, మాతంగి కృష్ణపై కేసులు పెట్టుకొని నడుస్తున్నాయి. ఇవి కాకుండా నియోజక వర్గంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అనుచరులు, టిడిపి నేతలకు పచ్చగడ్డేస్తే భగ్గుమంటుంది. ఇలాంటి సమయంలో టిడిపి నేతలు ఆయనకు ఆహ్వానం పలికి, పోటీకి సహకరిస్తారా ? అనే సందేహం కలుగుతోంది. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన మనస్సులోని మాట బయటపెట్టినా టిడిపి నేతలు పెద్దగా స్పందించడం లేదు. ఇంకా 15 నెలలు సమయం ఉంది కదా చూద్దాం అంటున్నారు. నియోజకవర్గంలోని నేతలు, కార్యకర్తల మనోభావాలు తెలుసుకోడానికి పార్టీని ఎలా అభివృద్ధి చేయాలనే విషయంపై ఆదివారం ఉదయం అబ్దుల్ అజీజ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఇక్కడ ఏం జరుగుతుంది.? టిడిపి అధిష్టానానికి ఏం చెబుతారు?, శ్రీధర్‌రెడ్డి వస్తే పరిస్థితి ఏమిటి ? అనే విషయాలపై చర్చించడానికి సిద్ధమవుతున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏదైనా సాధ్యమే. ఏం జరుగుతుందో చూడాలి. టిడిపి టికెట్ ఇవ్వక పోయినా వైసిపి తప్ప ఏపార్టీ టికెట్ పైనైనా పోటీచేస్తానని ప్రకటించారు. ఏం జరుగుతుందో చూడాలి..

అందుబాటులో 'మొబైల్ హంట్' సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు: సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితుల కోసం జిల్లా పోలీసు యంత్రాంగం వినూత్న రీతిలో 'మొబైల్ హంట్' సేవలు అందుబాటులోకి తీసుకొస్తుందని ఎస్‌పి సిహెచ్ విజయరావు ప్రకటించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ ఫోన్లు దొంగతనానికి గురైనట్లు భావించినా, అనుమానం వచ్చినా వెంటనే 9154305600 వాట్సాప్ నెంబర్‌కు మేసేజ్ చేయాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఎఫ్‌ఐఆర్ నమోదు చేయకుండా కేవలం వాట్సాప్ మేసేజ్ చేయడం వల్ల చోరీకి గురైన సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి బాధితులకు అందజేస్తామన్నారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు వాట్సాప్ నెంబర్‌కు మేసేజ్ చేసిన వెంటనే పూర్తి వివరాల కోసం ఒక లింక్‌ను పంపిస్తారని, ఆ లింక్‌ను క్లిక్ చేసి వివరాలు పూరించాల్సి ఉంటుందన్నారు. ఫిర్యాది పేరు, చిరునామా, చోరి అయిన తేది, సమయం, మొబైల్ పోయిన స్థలం, చోరీకి గురైన విధానం, ఫిర్యాదిదారుడు ఏ పోలీసు స్టేషన్ పరిధికి చెందిన వాడో తెలియజేయాలన్నారు. అదే సమయంలో సెల్‌ఫోన్ ఐఎంఈఐ నెంబరు, ఈ మెయిల్ ఐటి, ఫిర్యాది దారుడికి సంబంధించిన ప్రభుత్వ గుర్తింపు కార్డు, తదితర వివరాలు అందజేయాలన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు: గతేడాది డిసెంబర్ 28న వరదాపురం సచివాలయం ట్రాక్టర్ కిందపడి చనిపోయిన కొత్త వెల్లంటి గ్రామానికి చెందిన గిరిజన వ్యక్తి కుటుంబానికి ఐటిడిఎ అధికారులు నెలరోజులకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేశారు. శుక్రవారం రూరల్ మండలం కొత్త వెల్లంటి గ్రామ గిరిజన కాపురస్తులు తిరువీధి బాబు కుమార్తె తిరువీధి శ్రీవల్లి కుటుంబానికి ఐటీడీఏ డెవల ప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త వెల్లంటి గ్రామ సర్పంచ్ తురిమెర్ల లక్ష్మమ్మ, సిపిఎం మాజీ ఎంపిటిసి పూడిపర్తి జనార్ధన్, నాయకులు మానికల చెంచురామయ్య లు పాల్గొన్నారు.

అదాని ఆస్తులను ప్రజలకు పంచాలి

ప్రజాశక్తి-నెల్లూరు:

ఆదాని ఆస్తులు జాతికి అంకితం చేసి ప్రజలకు పంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని రైల్వే ఫీడర్స్ రోడ్డు సమీపంలోని స్టేట్‌బ్యాంక్ కార్యాలయం ఎదుట సిపిఐ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంపదను ఆదానికి కట్టబెడుతున్న బిజెపి ప్రభుత్వం వైఖరి విడనాడాలన్నారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, షాన్వాజ్, రామరాజు, అజీజ్ అహ్మద్, గోపాల్, మున్నా, శేఖర్, సర్దార్, జలీల్, హాజీ అలీ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-పొదలకూరు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖరీఫ్ 2022-23 సీజన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,అందులో భాగంగా రైతులకు శుక్రవారం అవగాహన కల్పించుటకు గ్రామ సభలు ఏర్పాటు చేశారు. ఈ సభలకు తహశీల్దారు ఐఎస్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి వాసు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ రవి పాల్గొన్నారు.ఈ గ్రామ సభలలో తహశీల్దారు మాట్లాడుతూ రైతులందరు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్ద విక్రయించి, కనీస మద్దతు ధర పొందాలన్నారు. రైతుకి, మిల్లర్ కు ఎటువంటి సంబంధం లేకుండా పొలాల నుండే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందనీ, దళారులను నమ్మి మోసోవద్దని తెలియజేశారు. కనీస మద్దతు ధర క్వింటాలుకి గ్రేడ్ -ఏ - రూ.2060, కామన్ వెరైటీ- రూ.2040 అని తెలిపారు. ప్రభుత్వమే


మాట్లాడుతున్న తహశీల్దార్ ప్రసాద్

గన్నీ బ్యాగులు సరఫరా చేస్తుందని, ఒకవేళ రైతే సొంత ఖర్చులు భరిస్తే ప్రభుత్వం నుండి గన్నీలకు, లేబర్ ఛార్జీలు, ట్రాన్స్ పోర్ట్ ఛార్జీలు చెల్లిస్తుందనీ తెలిపారు . రైతు తప్పని సరిగా ఈ క్రాప్, నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.ఈ గ్రామసభలు తాటిపర్తి, మహమ్మదాపురం, విరువూరు, సూరాయపాలెం, నేదురుపల్లి, చెన్నారెడ్డి పల్లి రైతు భరోసా కేంద్రాలలో ఏర్పాటు చేశారు.

దళారులను నమ్మొద్దు

ప్రజాశక్తి-పొదలకూరు రైతులు పండించిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని తొందరపడి దళా రుల చేతిలో మోసపోవద్దని తహశీల్దార్ ఐఎస్ ప్రసాద్ పేర్కొ న్నారు. మండ లంలోని తాటిపర్తి మహమ్మదా పురం, విరువూరు, సూరాయపాలెం, నేదురుపల్లి, చెన్నారెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం రైతు భరోసా కేంద్రాలలో రైతులకు గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రవి , మండల వ్యవసాయశాఖ అధికారి వాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖరీఫ్ 2022-23 సీజన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో ఆయా రైతుభరోసా కేంద్రాల సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి కాకాణి

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కోరడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సాటి దేశవ్యాప్తంగా ఎవరూ లేరని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో గత తెలుగు దేశం ప్రభుత్వానికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు. కార్యక్రమంలో విజయ డెయిరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, కన్వీనర్ శంకరయ్య గౌడ్, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, మాజీ సర్పంచ్ ఆకుల మధు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



కవి "అవ్వారు"కు సన్మానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని కష్ణారెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రముఖ కవి అవ్వారు శ్రీధర్ బాబుకు ఘన సన్మానం జరిగింది. శ్రీధర్ బాబు రచించిన ఎగురుతున్న పద్యం కవితా సంపుటి ఎన్నికైంది. జనరంజక కవి ప్రతిభా పురస్కారాలు పొందిన అవ్వారు శ్రీధర్ బాబుని నెల్లూరులోని సాహితీ మిత్రులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో అత్యుత్తమ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి -కందుకూరు:సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పందలపాడు, జిల్లెలమూడి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు.కార్యక్రమంలో పందల పాడు, జిల్లెలమూడి గ్రామాల సర్పంచ్‌లు కె పద్మావతి, జి వెంకటేశ్వర్లు, ఎంపీపీ, జెడ్‌పిటిసిల ప్రతినిధులు ఇంటూరి మాధవరావు, తొట్టెంపూడి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కుమ్మర బ్రహ్మయ్య, ఆవుల మాధవరావు, వైసిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, తోకల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

బడ్జెట్లో ఉపాధి హామీకి రూ.1,50,000 కోట్లు కేటాయించాలి

ప్రజాశక్తి-గుడ్లూరు :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో 1,50,000 కోట్లు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు డిబేట్ చేశారు. గుడ్లూరు హైస్కూల్ ప్రాంగణంలో వ్యవసాయ కార్మిక సంఘం జెండాను శుక్రవారం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభాలు చేకూర్చే విధంగా ఉన్నదని పేదలకు ప్రయోజనం ఏమాత్రం లేకుండా బడ్జెట్లో నిధులు కుదించడం జరిగిందని జివి విమర్శించారు.కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు సుంకర విజయలక్ష్మి, నేలటూరి తిరుపాలు జంగాల గోపాలు రాపూరి, బాల్యాద్రి ఎంజాలయ్య కొమరగిరి అంజయ్య పాల్గొన్నారు.

టిడిపి నాయకుడికి పరామర్శ

ప్రజాశక్తి-ఉలవపాడు: మండలంలోపి చాకిచెర్ల గ్రామం టిడిపి మండల నాయకులు మాజీ తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు తోట రామ్మూర్తి బైపాస్ సర్జరీ జరిగింది. వీరిని నెల్లూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ పరామర్శించారు. చాకిచెర్ల గ్రామం అంకమ్మ పాలెం తెలుగుదేశం పార్టీ కార్యకర్త పొన్నపూడి శ్రీను కుమారుడు ప్రమాదవశాత్తు చనిపోయాడు. అది తెలుసుకున్న ఆయన పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఆరోపణలు అవాస్తవం

ప్రజాశక్తి-కందుకూరు: మండల విద్యాశాఖ అధికారి పై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ఉపాధ్యాయ సంఘాలు శుక్రవారం ఖండించాయి. ఈనెల 10వ తేదీ ఓ పత్రికలో కందుకూరు మండల విద్యాశాఖ అధికారి పై కొందరు ఉపాధ్యాయులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని మండలంలోని యుటిఎఫ్, ఏపీటీఎఫ్, ఎస్‌టియు, బిటిఏ సంఘాల నాయకులు చెప్పారు. శుక్రవారం వారు చెప్పిన విరాలు ఇలా ఉన్నాయి. నూతన విద్యా విధానంలో భాగంగా 3,4,5 తరగతులకు సమీపంలోని ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ విలీనం చేసింది. ఆ తర్వాత మండలంలోని మిగులు ఉపాధ్యాయులను ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రభుత్వ నిబంధనలు పాటించి మొదట అదే కాంప్లెక్స్‌లోను మిగిలిన ఉపాధ్యాయులను మండలంలోని ఎక్కువగా మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఒకటి నుండి 5 తరగతిలో ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలలకు నిష్పక్షపాతంగా సర్దుబాటి చేసిన మండల విద్యాశాఖ అధికారిపై కొందరు ఉపాధ్యాయులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేస్తున్న ఆరోపణలు శోచనీయమని ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి పై చేసిన ఆరోపణలు ఖండిస్తూ వారి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పి.వెంకటేశ్వర్లు, పి.మురళీకష్ణ, తోట శ్రీనివాసరావు, ఆరిబోయిన వెంకటేశ్వర్లు, గుళ్లా వెంకట్రావు, పి.కష్ణయ్య ,బిటిఏ నాయకులు ఎస్‌కె అబ్దుల్లా, పి.సూర్యనారాయణ ఖండించిన వారిలో ఉన్నారు.

ఆలయానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతుంది. గురువారం అలంకారం సోదరులు అలంకారం కోటంరాజు భార్య వరలక్ష్మమ్మల జ్ఞాపకార్థం రూ.25501లు విరాళాన్ని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మహీధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణం శరవేగంగా, సుందరంగా ఆలయ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఆవుల మాధవరావు, అలంకారం విజయకుమార్, అలంకారం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎల్ఐసిలో మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-కందుకూరు: జీవిత బీమా కార్యాలయంలో శుక్రవారం ఒంగోలుకు చెందిన రమేష్ సంఘమిత్ర ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. మెడికల్ క్యాంపును ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఐవిఏ కాంతారావు ప్రారంభించారు. సంఘమిత్ర, ఎల్ఐసి కలిసి ఈ వైద్య శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. కందుకూరు ప్రాంత ఎల్ఐసి ఏజెంట్లు, ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు 100 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసిజి, షుగర్, రక్త పరీక్షలు చేశారు. అవసరమైన మందులు ఉచితంగా అందించారు. డాక్టర్ జహంగీర్ సుల్తాన్ (పల్మనాలజిస్ట్) ఆధ్వర్యంలో వైద్యుల బందం మెడికల్ క్యాంపులో పాల్గొని వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, విస్తరణ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నేతను కొట్టడం అమానుషం

ప్రజాశక్తి-కందుకూరు: చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరులో జరుగుతున్న యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండీ రాకేష్ పై సిఐ చేయి చేసుకోవడం అమానుషమని టిడిపి నాయకులు కూనం నరేంద్ర తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ రాకేష్ పై చేయి చేసుకున్న సిఐపై తక్షణమే పోలీసు ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు సభలు పెట్టుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికే విరుద్ధమన్నారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న విశేష స్పందనను సిఎం ఓర్వలేకున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

అన్నదానానికి రూ.50వేలు విరాళం

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక శివాలయంలో శివ స్వాములు చేసే అన్నదానానికి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ రూ.50వేలు శుక్రవారం తన కార్యాలయంలో విరాళంగా అందజేశారు. ఎవరు ఆకలితో ఉండకూడదని ఎప్పుడు కావాలన్నా అప్పుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటానని శివ స్వాములకు ఇంటూరి రాజేష్ హామీ ఇచ్చారు. దీంతోపాటు శివాలయంలో ఎప్పుడు కావాలన్నా తన పేరుపై అన్నదానం చేయాలని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ అడిగిన వెంటనే అన్నదానానికి విరాళం అందజేసి ఎప్పుడు కావాలన్నా అన్నదానానికి సహకరిస్తానని చెప్పిన రాజేష్ పెద్ద మనసుకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.


విరాళం అందజేస్తున్న ఇంటూరి

పిడిఎఫ్ ఎంఎల్‌సిలను గెలిపించాలి

ప్రజాశక్తి-కందుకూరు: యుటిఎఫ్, ప్రజాసంఘాలు బలపరిచిన ఎంఎల్‌సి అభ్యర్థులు పొక్కిరెడ్డి, బాబు రెడ్డిని, మీగడ. వెంకటేశ్వర్లు రెడ్డిని గెలిపించాలని కోరుతూ జరుగుతున్న ప్రచారంలో భాగంగా పట్టణంలోని చైతన్య టెక్నో స్కూల్‌లో ప్రయివేట్ పాఠశాల ఉపాధ్యాయులను కలిసి యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ ఓట్లు వేయాలని కోరారు.


మాట్లాడుతున్న నాయకులు

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి-గుడ్లూరు: మండలంలోని డప్పులంపాడు పూరేటిపల్లి దగ్గర ఉన్న మన్నేరు లో నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో జిల్లా మైనింగ్ అధికారులు దాడులు చేసి రెండు ఇసుక లోడు ట్రాక్టర్లుని శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పన్నులను చెల్లించాలి

ప్రజాశక్తి-కందుకూరు: జిల్లా రవాణా శాఖ ఉపరవాణా కమిషనరు బి. చందర్ ఆదేశాల మేరకు కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి కార్యాలయ పరిధిలోని కందుకూరు, ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం మండల్లాలో రవాణా వాహన యజమానులకు సరుకు రవాణా వాహనములకు సంబందించి 3నెలలు పన్నులను వెంటనే చెలించాలని వాహనాల తనిఖీ అధికారి ఎస్‌కె ఎండి రఫీ కోరారు. అందరు వాహన యజమానులు వెంటనే సకాలంలో పన్నులు చెలించి సహకరించాలని కోరారు.



యువనేతకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-కందుకూరు: చిత్తూరు జిల్లాలో జరుగుతోన్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో శుక్రవారం కందుకూరు తెలుగుదేశం పార్టీ యువనేత కంచర్ల సందీప్ పాల్గొన్నారు. యువనేత అడుగులో అడుగై తన మద్దతుని తెలిపారు. 400 రోజులు 4వేల కిలోమీటర్లు యాత్ర నిర్విఘ్నంగా జరగాలని ఆకాంక్షించారు. యాత్ర విజయం సాధించి తద్వారా రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అనే ధీమా వ్యక్తం చేశారు.



రాజీనామా అప్పుడే చేస్తా..!

నాయకులు, కార్యకర్తలను కాపాడుకుంటా
ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి బీ ఫామ్‌పై గెలిచినా ఇప్పుడు పార్టీలో లేను కనుక రాజీనామా చేయాలని కోతున్నారని, టిడిపిలో గెలిచి, వైసిపిలో ఉన్న ఎంఎల్‌ఎలు రాజీనామా చేసినప్పుడు తాను రాజీనామా చేస్తానని నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి అధికార దాహంతో తన వద్ద ఉన్న కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలను తన వైపు తిప్పు కున్నా అనేక మంది తనపై ఉన్నారని వారిని కాపాడుకుంటానన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అనేక మంది సర్పంచ్‌లు, ఎంపిటిసిలను ఆయన పరిచయం చేశారు. బెదిరింపులకు ఏ మాత్రమూ తగ్గనని మరోసారి ప్రకటించారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో వైసిపి నుంచే పోటీచేస్తారని చెప్పమంటే తాను ఐదేళ్లకోసారి ఆలోచిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబునాయుడు ట్యాప్‌లో పడలేదని, ప్రజల ట్యాప్‌లో పడ్డానన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహిస్తానని, అందులో ఎలాంటి రాజీ లేదన్నారు. అధికారుల ద్వార లేదా పోరాటాల ద్వార ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసే మున్సిపల్ కార్పొరేషన్ మీటింగ్‌కు పిలిచినా, పిలవకపోయినా తాను, మేయర్ హాజరవుతా మన్నారు. ఇరుకళల దేవాలయం గ్రామ జాతర విషయంలో దేవాదాయశాఖకు ఉత్తరం రాస్తానని, అనుమతి ఇస్తారనే నమ్మకం ప్రకటించారు. ఇందులో రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేంద్ర హోంశాఖకు ఉత్తరం రాశానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉత్తరం రాయా లన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరయ్యారు.


మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

పేదలకు రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక బందావనంలో సేవా సమితి అధ్యక్షుడు చనమాల శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రేయర్ మీటింగ్ శుక్రవారం జరిగింది. జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి కొన్నేళ్ల నుంచి వికలాంగులకు, అనాథలకు వద్ధులకు చేయుచున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం లక్కనపల్లి జయలక్ష్మి అందజేసిన రగ్గులను శీలం కోటేశ్వరి పేదలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శీలం వెంకటేష్, విశ్వ, శీలం అరుణవెంకటేష్, స్నేహిక, ప్రహర్షిని, నిహారిక, శామ్యూల్, ప్రిస్కిల్లా తదితరులు పాల్గొన్నారు.

అదాని ఆస్తులు జప్తు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు: దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ, ప్రయివేటు రంగం చేసి అదానికి ఆస్తులను పెంచిన నరేంద్ర మోడీ వాటిని జప్తు చేసి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన సమయంలో ఇచ్చిన విభజన హామీలను నెరవేర్చాలని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బూసి సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఐ కార్యాలయం నుండి నినాదాలతో ఆర్‌డిఒ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.

నూతన దంపతులకు ఎంఎల్‌ఎ ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు: ఉలవపాడు ప్రజాశక్తి విలేకరి మీరాసా కుమారుడు రబ్బానీ వివాహం కందుకూరులోని విజయ బాలాజీ కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగింది. ఈ వివాహానికి కందుకూరు ఎంయల్‌ఎ మహీధర్ రెడ్డి, ప్రజాశక్తి సిబ్బంది విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదిం చారు.

టేబుళ్లు, కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక కోటారెడ్డి నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్ కు ఎపి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు సూచన మేరకు కీర్తిశేషులు జరుగుమల్లి నరసింహం భార్య సుబ్బులు జ్ఞాపకార్థం వారి మనవళ్లు జరుగుమల్లి సతీష్, మనోజ్‌లు 25 వేల రూపాయల విలువైన టేబుళ్లు కుర్చీలు కందుకూరు శాసనసభ్యులు మహీధర్ రెడ్డి శుక్రవారం అందజేశారు.అందజేసిన వారికి ధన్య వాదాలు తెలిపారు.

పాన్ బ్రోకర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పొదలకూరు:ఎ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక పట్టణంలోని రాజావీధిలో శుక్రవారం జరిగింది. అధ్యక్షులుగా పొట్టిసుధాకర్, ఉపాధ్యక్షులుగా అనిశెట్టి.వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా లక్కు.రాఘవరెడ్డి, కోశాధికారిగా నర్లా. శ్రీనివాసులు రెడ్డి, సహాయ కార్యదర్శి గా మిరియాల శ్రీనివాసులు ఎన్నికయ్యారు. తాజా మాజీ మండల పాన్ బ్రోకర్స్ అధ్యక్షులు సుబ్బానాయుడు, వరదా రెడ్డి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఇళ్ల స్థలాల కోసం వినతి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి ఇంటి స్థలం కేటాయించాలని ప్రయివేట్ టీచర్ల గౌరవ అధ్యక్షులు సూరా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి ఆత్మకూరు పట్టణంలోని ప్రయివేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో దాదాపు 300 మంది ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటేరు మల్లికార్జున, కార్యదర్శి సుధాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు నాగేశ్వరావు, మస్తాన్, పెంచలరావు, వెంకటరెడ్డి, గొర్ల వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులున్నారు.

గైనకాలజిస్ట్ విభాగం ప్రారంభం



ప్రజాశక్తి-కావలి : డాక్టర్ దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో శుక్రవారం గైనకాలజిస్ట్ విభాగాన్ని పిఎంపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.డి.దివాకర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకరనాయుడు ప్రారంభించారు. డాక్టర్ బత్తిన సురేంద్రబాబు, గొట్టిపాటి మాలిని దేవిని మీడియాకు పరిచయం చేశారు. ప్రముఖ గైనకాలజిస్టుగా పేరు ఉన్న ప్రముఖ వైద్యురాలు గొట్టిపాటి మాలినిదేవి సేవలు నేటినుండి డాక్టర్ దేవదానం మెమోరియల్ హాస్పిటల్, కావలిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా జనరల్ సర్జన్ డాక్టర్ బత్తిన సురేంద్రబాబును మీడియాకు పరిచయం చేస్తూ ఈ సందర్భంగా సభను వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్‌కె భాదరీనారాయణ ప్రముఖులను ఆహ్వానించారు. పిఎంపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దివాకర్ మాట్లాడుతూ డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో ఇలాంటి సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు.

నిధులు గోల్‌మాల్

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కంపసముద్రం గ్రామానికి చెందిన పొదుపు గ్రూపు సభ్యులకు చెందిన రూ.13లక్షల స్త్రీ నిధి నిధులను వివోఎ గోల్‌మాల్ చేశారని సభ్యులు ఆరోపించారు. వెంటనే స్పందించిన ఎపిఎం బుజ్జమ్మ అక్కడికి వెళ్లి సర్పంచ్, గ్రామ పెద్దల సమక్షంలో విఓఎను విచారించగా, గ్రూపు సభ్యులు రికవరీ డబ్బులను బ్యాంక్‌లో కట్టమని ఇవ్వగా కొంత నగదు జమచేసి మిగిలిన డబ్బులను తమ సొంత ఖర్చులకు వాడుకున్నట్లు తెలిపారు. వెంటనే వివోఎను విధులనుండి తొలగించి లక్ష రూపాయలను వసూలు చేయగా మిగిలిన నిధులను చెల్లించడానికి 15వ తేదీవరకు గడువు కోరారని ఎపిఎం తెలిపారు. నిధులను చెల్లించని పక్షంలో క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి అవకతవకలు జరగకుండా జిల్లా డిఆర్‌డిఎ పిడి టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారని, గ్రూపులోని సభ్యులను ఎవరైనా డబ్బులు అడిగితే నెంబర్‌కు ఫోన్ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

యథావిధిగా నేడు పాఠశాలలు

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు యథావిధిగా శనివారం నిర్వహించాలని ఎంఇఒ మస్తాన్‌వలీ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి సెలవులలో ఒకరోజు అదనంగా ఇచ్చిన సెలవుదిన బదులుగా రెండవ శనివారం పనిదినంగా నిర్వహించబడాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు.

కళాశాల 22వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 22వ వార్షికోత్సవాన్ని శుక్రవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో ప్రథమ స్థానంలో ఐదవ సీటు సాధించామన్నారు. ఇప్పటివరకు 1900మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేసి 1200మంది పలు ఉద్యోగాలలో స్థిరపడ్డారని తెలిపారు. కళాశాల అభివృద్ధి కోసం పూర్వవిద్యార్థుల కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమావేశం

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కావలి డివిజన్ పంచాయతీరాజ్ అధికారి ఆదినారాయణ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పి.ఫలని నెలాఖరు నాటికి ఇంటి పన్ను వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అనధికారికంగా లేఅవుట్లు వేసిన వారికి నోటీసులు జారీ చేసి అనుమతులు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ధికారులు సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : మానవత - నైతికత రాష్ట్ర వ్యాప్త ఉద్యమం 11వ తేదీనుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు, అందుకు సంబంధించిన వాల్‌పోస్టర్ శుక్రవారం జమాత్ ఎ ఇస్లామి హింద్ కావలి శాఖ వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన సమాజ నిర్మాణం మానవతా నైతికతతోనే సాధ్యమని, దీని కోసం యువతీ యువకులు ముఖ్యపాత్ర వహించాలని పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన ముసునూరులోని మజిద్ బిలాల్‌లో కరపత్రాలు ఆవిష్కరించారు. మహిళా విభాగం జిల్లా ఇన్‌ఛార్జి ఫాతిమా, బాధ్యులు నూర్జహాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రమాదవశాత్తు మరణించిన టిడిపి కుటుంబ సభ్యులకు మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు సూచనలతో టిడిపి నాయకులు శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. కొండాయపాలెం పంచాయతీ దుర్గంపల్లిలో మామిళ్ల వెంగయ్య, రమేష్, పార్టీ కార్యకర్తలు ప్రమాదం వలన మరణించడంతో వారి కుటుంబాని ఆదుకోవాలని మండల అధ్యక్షులు చింతలపాటి జయప్పను ఆదేశించడంతో దుత్తలూరు మండల సోమల నగర టిడిపి నాయకులు జి కృష్ణారెడ్డితో వారి కుటుంబాలకి రూ.20వేల ఆర్థికసాయం చేశారు. రైతు సంఘం నాయకులు బొజ్జ నర్సింహులు, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు శివ పాల్గొన్నారు.

ఉపఖజానా కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉప ఖజానా కార్యాలయాన్ని జిల్లా ఖజానా అధికారి గంగాద్రి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచన, సలహాలు అందజేసి ఆయన మాట్లాడుతూ ఖజానా శాఖ విధుల్లో భాగంగా తనిఖీకి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఉదయగిరి ఉప ఖజానా అధికారిణి సిహెచ్ మమత, సీనియర్ అకౌంటెంట్ ఎన్.జిఓ నియోజకవర్గం అధ్యక్షులు బొమ్మతట్ల శ్రీహరి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



ప్రజాశక్తి కోవూరు : కోవూరు పట్టణ పరిధిలోని మైథిలి సెంటర్ వద్ద శుక్రవారం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను రాష్ట్ర వ్యవసాయ సహాయ మండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి ప్రారంభించారు. జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపిపి పార్వతమ్మ, వైస్ ఎంపిపి శివుని నరసింహారెడ్డి, కవరగిరి ప్రసాద్, మల్లువరపు చిరంజీవి, కోశుపేన్ జలీల్, ఎపి కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అంకయ్య, జిల్లా అధ్యక్షులు లవకుమార్, నిర్వాహకులు విజయకుమార్, జాన్సన్, విజయానంద్, సింహాద్రి, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ నందకిషోర్, దేవిరెడ్డి సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు ఆదర్శం వసుంధర

ప్రజాశక్తి-నెల్లూరు : జ్యోతినగర్‌లోని వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో పిఎంపి అసోసియేషన్, రూట్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నారాయణ దంత వైద్యశాల హెచ్‌ఒడి డాక్టర్ నటరాజన్ కన్నన్ ముఖ్యఅతిథిగా హాజరై వసుంధరను మహిళలందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. హైదరాబాద్, గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 5వ జాతీయ మాస్టర్స్ 2023 క్రీడల్లో వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జె.వసుంధర పరుగు పోటీలు, లేట్ పరుగు పోటీలలో నాలుగు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం సాధించిన సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. అనుమల జయ ప్రకాష్, షేక్ రసూల్, శావరపు విజయ్‌కుమార్, గోరంట్ల శేషయ్య పాల్గొన్నారు.

అందుబాటులో అవుట్ పోస్టులు

ప్రజాశక్తి-నెల్లూరు : పెంచలకోనలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పర్యాటక ప్రదేశాలైన కోడూరు, మైపాడు బీచ్‌లలో ఎపి టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్టు సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఎస్‌పి విజయరావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము ఏర్పాటు చేసిన అవుట్‌పోస్టుల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సుదూర ప్రాంతాల నుండి విచ్చేసే భక్తులు, సందర్శకులు, ప్రజల రక్షణ, మార్గదర్శిగా ఉంటారన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం వంటివని టీడీపీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు కొంతం రఘురాము పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నరుకూరులో ఎనిల్ స్పెషాలిటీ హాస్పిటల్ (నెల్లూరు) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ అవినయ్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో ముఖ్య అతిథులుగా రఘురాము, అన్నం శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి పాకం వెంకయ్య తదితరులు హాజరయ్యారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అల్లూరు

తాగునీటి సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపుతానని కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు దాహార్తి తీర్చడం ఇక్కట్లు చెందుతున్న నేపథ్యంలో ఎంఎల్‌ఎ గ్రాంట్ నుండి రూ.50 లక్షలు, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు నిధులతో మరో రూ.50 లక్షలు వెచ్చించి తాగునీటి సమస్య తీరుస్తామని హామీ ఇచ్చారు. తదుపరి ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామాల వారీగా వైసిపి నాయకులతో మంతనాలు జరిపారు. ఇదిలా ఉండగా కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు, కావలి మాజీ ఎఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి జాడ కనిపించకపోవడంతో కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది. ఆయన ఎంఎల్‌ఎ వెంట లేకపోవడంతో వైసిపి నేతల్లో విస్తృత చర్చ మొదలైంది. ఆ పార్టీలో జరిగే అంతర్గత



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి


కుమ్ములాటల వ్యవహార శైలిపై తలో వైపునకు వెళ్లి ఆసక్తిగా చర్చించుకోవడం కొస మెరుపు. వైసిపిలో విభేదాలు భగ్గుమంటున్నాయని త్వరలో బయటపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలియజేస్తున్నారు. అభిప్రాయ బేధాలు ఉన్నా ఇరు వర్గాల నేతలు బయట పడకుండా వ్యవహరించడం కొసమెరుపని అంటున్నారు. ఇటీవల పలు మార్లు ఎంఎల్‌ఎ రాక మన్నెమాల కనిపించ లేదని గతంలో ఎంఎల్‌ఎ వస్తున్నారంటే ముందుగా విచ్చేసి అంతా హడావుడి సృష్టించి సభలు, సమావేశాలలో ప్రధాన పాత్ర పోషించి వెళ్లేవారన్నారు. అంతేకాకుండా వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని శాఖల అధికారులకు ఆయన మాటే శాసనం కాగా ఆయన అధికారులకు ఏంచెప్పినా క్షణాల్లో పనులు చక్కబెట్టడం జరిగేదని గ్రామస్థాయి నాయకులు తెలిపారు. అధికారులు మాట వినకపోతే శాసనసభల్లోనే బహిరంగంగా నిలదీసే వారని అప్పట్లో ఇదే సమావేశ మందిరంలో ఇద్దరి నేతలు అన్ని శాఖల అధికారులు పిలిచి కార్యకర్తలను పరిచయం చేసి పనులు చేయాలని ఆదేశించినట్లు గుర్తు చేశారు. తదుపరి పూర్తిగా మన్నెమాల హవా కొనసాగేదని మరో వర్గం నేతలు అదా పార్టీ కార్యకర్తలకు పూర్తిగా దూరమయ్యారని వివరించారు. రామలక్ష్మణులు లాంటి ఇద్దరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయని గుసగుసలాడుతున్నారు. ప్రభుత్వ అధికారులను పిలిచి ఇకనుండి ఇలాగే వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిపి దద్దాల శకరీశ, జెడ్‌పిటిసి చలంచర్ల వేణమ్మ, ఎఎంసి వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గుమ్మడి సురేంద్ర, వైసిపి నాయకులు నీలం సాయికుమార్, కోడూరు సాధక్‌కుమార్ రెడ్డి, సామంతల సురేష్‌రెడ్డి, షేక్ ఉస్మాన్ షరీఫ్, మధురెడ్డి, కరేటి దైవదానం తదితరులున్నారు.

ముమ్మరంగా ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ల రెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పోక్కిరెడ్డి బాబురెడ్డికి మద్దతుగా శుక్రవారం పలు ప్రాంతాలలో యుటిఎఫ్, సిఐటియు, సిపిఎం నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలంటూ ఓటర్లను కలుసుకొని అభ్యర్థించారు. శాసనమండలి సభ్యుల ఎన్నికలకు నగర మోగింది మార్చి 13వ తేదీ నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్ నిర్ణయించడంతో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం పట్టణంలో జోరుగా సాగించారు. తమ అభ్యర్థులను గెలిపించాలని జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో సిఐటియు, సిపిఎం నాయకులు మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సంధాని, యుటిఎఫ్ నాయకులు గంగాధర్, పెంచలయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు హరికృష్ణ తదితరులున్నారు.



ప్రజాశక్తి-కావలి : స్థానిక 26వ వార్డులో శుక్రవారం క్రాంతి స్కూలు ఏరియా ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ రోడ్డు ప్రాంతాలలో సిఐటియు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం పిడిఎఫ్ తరఫున పట్టభద్రుల ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కలిసి కోరారు. సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, బోగిశెట్టి కిష్టయ్య, కె చెన్నయ్య, డివైఎఫ్ఐ నాయకులు పసుపులేటి పెంచల నరసింహం, పాశం కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అదాని ఆస్తులను జాతీయం చేయాలి



నిరసన ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-కావలి

బ్యాంకు రుణాల పేరుతో ప్రజలసొమ్ము ఎగ్గొట్టే గౌతమ్ అదానీ ఆస్తులను జప్తు చేసి, జాతీయం చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తూ దేశసంపదను సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధాని మోడీ, గౌతమ్ అదానీ ఛిన్నాభిన్నం చేశారని, మోడీలాంటి ప్రధాని ఉంటే భారతదేశం గాఢాంధకారంలోకి వెళ్లిపోయే ప్రమాదముందన్నారు. మోడీ ప్రభుత్వ రంగ సంస్థలైన విమానాశ్రయాలను, పోర్టులు, బొగ్గు, విద్యుత్, సిమెంట్, ఎల్‌ఐసి, బిఎస్‌ఎన్‌ఎల్ తదితర రంగాలన్నీ గౌతమ్ అదానీకి కట్టబెట్టడం దారుణమన్నారు. కరోనా ప్రమాదకర సమయంలో ప్రజల సంపదను అడ్డగోలుగా దోచారన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఎపికి విభజన హామీలు అమలు చేయలేదన్నారు. తీరని అన్యాయం జరిగినా నోరు మెదపని సిఎం, జగన్మోహన్‌రెడ్డి అవినీతి అదానికి భూ కేటాయింపులు చేశారని విమర్శించారు. కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.నాగరాజు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు, సుబ్రమణ్యం, నారాయణ, అంకయ్య, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచని గిరిజనులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న బత్తిన లక్ష్మణశేఖర్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా గిరిజనుల బతుకులు నేటికీ అభివృద్ధి చెందలేదని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిన లక్ష్మణ శేఖర్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పురపాలక పరిధిలోని అనంతరాయినియేని ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక పరిధిలోని అనంతరాయినియేని గిరిజన ప్రాంతంలో పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో గ్రామానికి వెళ్లడానికి దారి సరిగా లేదని, ఒకవేళ ఎవరైనా బాలింత డెలివరీ అయితే హాస్పిటల్‌కు వెళ్లే లోపే దారిలోనే ప్రసవించే పరిస్థితి ఉందన్నారు. ఇక్కడ దయనీయ పరిస్థితి ఏమిటంటే శ్మశాన వాటిక లేదని, వాళ్ల అభివృద్ధి చూస్తే కనీసం తాగడానికి నీళ్లు అందుబాటులో లేవని తెలిపారు. శ్మశానం లేక బొగ్గేరులో ఖననం చేస్తున్నట్లు, ప్రభుత్వాన్ని తాను అడుగుతున్నానని స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయినప్పటికీ గిరిజనుల బతుకులు ఇలా ఉన్నాయంటే ఎంత దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నామో అర్థమవుతుందన్నారు. ఈ గిరిజన గ్రామానికి మౌలిక వసతులైన రోడ్లు, శ్మశానం నీటి వసతి తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం మండల కన్వీనర్ ఎం సురేష్, గిరిజనలు పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'



మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

ప్రజాశక్తి-కావలి

స్థానిక 16వ వార్డులో శుక్రవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి జగన్ చేతగాని పరిపాలనను వివరించడంతోపాటు స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కావలిలో రెండు సార్లుగా శాసనసభ్యులుగా ఎన్నికైన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఏదైనా ఒక్క అభివృద్ధి పని చేశారా అని ప్రశ్నించారు. ఈ బాలకృష్ణారెడ్డి నగర్‌లో ఏ అభివృద్ధి పని జరిగినా టిడిపి హయాంలోనే జరిగిందని, అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియని విధంగా బాలకృష్ణా రెడ్డి నగర్ ప్రజలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం అడ్డుపెట్టుకొని తమ పార్టీ వారిని ఇబ్బందులు పెడితే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పేద ప్రజలను దోచుకు తినడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఇక్కడి శాసనసభ్యులు ప్రజలను పట్టించుకునే దాఖలాలే లేవని మండిపడ్డారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలను అర్థమయ్యేలా వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. తిరిగి ఒక్క ఛాన్స్ అని అడిగే అర్హత కోల్పోయారని, అధికారంలోకి వచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, రాష్ట్ర బీసీ సాధికారిక సమితి కార్యవర్గ సభ్యులు కమ్మిశెట్టి రమణయ్య, రాష్ట్ర పార్టీ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, 31వ వార్డు పార్టీ ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, వార్డు ఉపాధ్యక్షులు బాబ్జి, పార్టీ ముఖ్య నాయకులు నేలపాటి మాల్యాద్రి, పటాన్ అమీర్ ఖాన్, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, కందవరపు రమణయ్య, నలమోతు శ్రీనివాసులు, పాముల కొండయ్య, జంగాలపల్లి తిరుపతి, పొట్లూరు తిరుపతి, ఈగ సూరయ్య, ఏలూరు కనకయ్య, కొమరగిరి చెంచురామయ్య తదితరులున్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ మోపూరు గమళ్లపాలెం గ్రామంలో శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్‌పిటిసి బీద గిరిధర్, నెల్లూరు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎరువులు, పురుగుమందు ధరలు అడ్డు అదుపు లేకుండా పెంచుకుంటూ పోతూ రైతుల నడ్డి విరుస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో టిడిపిఐ నాయకులు బండి శ్రీనివాసులురెడ్డి, అరగల రమణయ్య, విడవలూరు దశరథ రామిరెడ్డి, చంతాటి రాజశేఖర్ బాబు, కావలి జగన్‌మోహన్ రావు, షేక్ నజీర్ బాషా తదితరులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ఉమామహేశ్వరపురం గ్రామ పంచాయతీలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోడూరు వెంకటేశ్వర రెడ్డి, లేళ్లపల్లి సుధీర్, గట్టాల పిచ్చయ్య, కాంద్ర రఘురామయ్య, గట్టాల రామచంద్రయ్య, కుంచాల తిరుమలేష్, గట్టాల సతీష్, పంటా ప్రసాద్, శ్రీనివాసులు, సన్నిగంటి వేణు, వెంకటేశ్వర్లు, క్రాంతి, మనోహర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నరసాపురంలో గ్రిగ్ పోటీలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని నరసాపురం ఎంవిఆర్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 98వ గ్రిగ్ జోనల్ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ పల్లవి పేర్కొన్నారు. శుక్రవారం హైస్కూల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను తెలియజేశారు. 12, 13, 14 తేదీల్లో నల్లపరెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో మైపాడు స్థానిక నేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జోన్‌స్థాయిలో 5 మండలాలకు సంబంధించి పాఠశాల విద్యార్థి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. పాఠశాల విద్యార్థులు రెండు కేటగిరీలుగా జూనియర్స్, సీనియర్స్ ఉంటారన్నారు. ఇందులో 17 రకాల



ఆటల పోటీలు ఉంటాయని గెలిచిన వారికి 900 పైగా బహుమతులు ఉంటాయని తెలిపారు. అనంతరం స్థానిక నేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ఆటల పోటీలు జరగబోయే గ్రౌండ్‌ను పరిశీలించినట్లు తెలిపారు. సమావేశంలో ఇందుకూరుపేట జెడ్‌పి బాలికల హెచ్‌ఎం ఝాన్సీలత, నర్సాపురం హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులున్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జిల్లా ఎన్నికల అధికారి అదేశాల మేరకు ఎంఎల్‌సి ఎన్నికల నిబంధనలను మండలంలోని అన్ని గ్రామాల్లో పాటించాలని ఆత్మకూరు ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని, అలాగే రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగించాలని, సచివాలయాలలో ఏర్పాటు చేసిన ఫొటోలు కూడా కనబడకుండా చూడాలని, గ్రామాల్లో ఏటువంటి ఎన్నిక నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు జరగకుండా చూడాలని ఆయన అన్ని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఏవైనా సమస్యలుంటే ఉన్నతి అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

వృద్ధురాలికి చేయూత

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బూదవాడ పంచాయతీలో శుక్రవారం ఓ వృద్ధురాలికి బియ్యం అందజేసి చేయూతనిచ్చారు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఓ వృద్ధురాలు తన ఇంటిపన్ను కట్టుకోలేనని, తనకు వచ్చే 5 కేజీల రేషన్ బియ్యం సరిపోవడం లేదని, ఇల్లు గడవడం కష్టంగా ఉందని వృద్ధురాలు ఎంఎల్‌ఎకు విన్నవించారు. వెంటనే స్పందించిన స్థానిక వైసిపి నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆ వృద్ధురాలికి జీవిత కాలం ఆమె ఇంటికి వచ్చే ఇంటి పన్నును కట్టి, తనకు వచ్చే రేషన్ బియ్యాన్ని ఆమెకే జీవితకాలం అందిస్తానని హామీనిచ్చారు. వృద్ధురాలు ఇంటికి పన్ను కట్టి రశీదును, రేషన్ బియ్యాన్ని అందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఎంఎల్‌ఎ, నాయకులు, ప్రజలు ఆయనను అభినందించారు.

లోకేష్ ప్రజా ఆదరణను అడ్డుకోలేరు

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో వచ్చే ప్రజాదరణను వైసిపి ప్రభుత్వం అడ్డుకోలేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబుయాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో గత 14 రోజులుగా యువగలం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన పాదయాత్రకు పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా నిబంధనలు పేరుతో ఆటంకాలు సృష్టించడం ఎంతవరకు సమంజసమని దుయ్యబట్టారు. పాదయాత్రకు ప్రజలు రైతులు యువకులు బ్రహ్మారథం పడుతుంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గుండెల్లో దడ మొదలై పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక పోలీసులు అడ్డం పెట్టుకొని జిఒ నెంబర్ 1 చూపిస్తూ ఆంక్షలుతో పాదయాత్రకు ఆటంకాలను సృష్టిస్తున్నారని ఆగ్రహం



మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాదయాత్రకు ఆటంకాలు కల్పించే కొద్దీ ప్రజల్లో రెట్టింపు ఉత్సాహంతో ఇంకా ఎక్కువ ప్రజాదరణ పాదయాత్ర సాగుతుందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర 400 రోజులు 4000 కిలో టమీటర్లు పూర్తి చేయడం తథ్యమన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలు చేసే పాదయాత్రలు ధర్నాలు రాస్తారోకాలు ఆటంకాలు సృష్టిస్తే ప్రభుత్వం పతనం కాక తప్పదని హెచ్చరించారు.

రైల్వేజోన్ ఏర్పాటుపై వేమిరెడ్డి ప్రశ్న..

ప్రజాశక్తి-నెల్లూరు



ఆంధ్రప్రదేశ్‌లో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ (ఎస్‌సిఒఆర్) ఏర్పాటు కోసం కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రకటన వెలువడే వరకు మంజూరైన ప్రతి పనికి సంబంధించిన వివరాలు, మొదలైనవి తెలపాలని శుక్రవారం పార్లమెంట్‌లో రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. 2022-23లో కేటాయించిన రైల్వే బడ్జెట్‌లో ఖర్చు చేసిన మొత్తం, ఏర్పాటైన కమిటీ పరిశీలిస్తున్న అధికార పరిధి సమస్యలు, వాటి స్థితిని తెలపాలన్నారు. అందుకుగాను స్పందించిన కేంద్ర మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్, సౌత్ కోస్ట్ రైల్వేస్ జోన్ హెడ్ క్వార్టర్ ఏర్పాటు కోసం రూ.106.89 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయబడిందన్నారు. సౌత్ కోస్ట్ రైల్వే (ఎస్‌సిఒఆర్) జోనల్ హెడ్‌క్వార్టర్స్ నిర్మాణం కోసం ల్యాండ్ పాకెట్ ఆఫీస్ కాంప్లెక్స్ గుర్తించినట్లు తెలిపారు.

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

జరిగిన ఉపాధి హామీ పనులు, ప్రభుత్వ పథకాలను నేషనల్ లెవెల్ మానిటరింగ్ కమిటీ బృందం ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ అంబటి శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శుక్రవారం మండల పరిధిలోని బండగానిపల్లి జి.చెర్లోపల్లి పంచాయతీల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి అమలు తీరుపై ఆరా తీశారు. అలాగే సచివాలయ సిబ్బందితో గ్రామంలోని ప్రజలు లబ్ధిదారులతో సమావేశమై పిఎం కిసాన్, ఉపాధి హామీ పథకం, గ్రామీణ సడక్ యోజన లాంటి పథకాలపై పలువురుని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం జక్కపల్లి గూడూరు, తాళ్లూరు పంచాయతీలలో రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలుపై రైతులకు, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి చేరేలా అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ డిజిటల్ అసిస్టెంట్లకు ఈ క్రాప్‌పై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లు తప్పులు లేకుండా బ్యాంకింగ్ ఈ క్రాప్‌ను చూడాలని సూచించామన్నారు. మండల వ్యవసాయ అధికారిణి విజయలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను కలిసిన 'కల్లూరి'

ప్రజాశక్తి-ఉదయగిరి : అనారోగ్యంతో చెన్నయ్ అపోలోలో చికిత్స పొందుతున్న ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని శుక్రవారం సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కల్లూరు వెంకటేశ్వర రెడ్డి ఎంఎల్‌ఎ



ఎంఎల్‌ఎను పరామర్శిస్తున్న కల్లూరి

ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని నియోజకవర్గ ప్రజలు చేపడుతున్న ప్రత్యేక ప్రార్థనలు ప్రజల దీవెనలను ఆయనకు తెలిపారు. తొందరలోనే కోలుకొని నియోజకవర్గ ప్రజలకు కనిపించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శాసన సభ్యులు వారితో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులే తనను కాపడుతున్నాయని తొందరలోనే ప్రజల మధ్యకు వచ్చి సేవ కొనసాగిస్తానన్నారు. వారితోపాటు జిల్లా ఎన్‌డిసిసి డైరెక్టర్ ఖిల్జీ సలీం, మండల కో ఆప్షన్ సభ్యులు సుభాని, సొసైటీ అధ్యక్షులు చితం రెడ్డి. సుబ్బారెడ్డి, మాబయ్య, బసిరెడ్డి. కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షులు కల్లూరి.రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రాకేష్‌పై ఎస్ఐ తీరు దుర్మార్గం : టిడిపి



ప్రజాశక్తి-కావలి : చిత్తూరు జిల్లాలో కొనసాగుతున్న జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండీ రాకేష్‌పై ఎస్.ఐ. అనిల్ చేయి చేసుకోవడం దుర్మార్గమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాను సారం నిర్వహించిన సమావేశంలో టిడిపి వాణిజ్య విభాగం నేతలు ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, జిల్లా అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోటా రమేష్, ప్రధాన కార్యదర్శి చవల మురళి, ఆర్యవైశ్య ప్రముఖులు, సీనియర్ కార్యకర్త చవల రామకృష్ణ, వాయుగుండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వ్యవసాయానికి పెద్దపీట

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వ్యవసాయానికి వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిల్లకూరు ప్రసూన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయశాఖ అధికారి యు.గీతా కుమారి అధ్యక్షతన ఎఎబి మండల సమావేశం జరిగింది. కార్యక్రమంలో జెడ్‌పిటిసి శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పలు అంశాల పురోగతిపై నగర పాలక సంస్థ అధికారులతో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు సమావేశం నిర్వహించారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం, కౌన్సిల్ సమావేశ మందిరం, పురసేవ సమావేశ మందిరంలో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.